APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 28-11-2024 | సంపుటి : 15 | సంచిక : 142 | పేజీలు : 12 | వెల : 5/-

## రైతు బంధు ఎక్కడ?



- బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్
- నాడు గల్లా ఎగరేసిన రైతు.నేడు నేలచూపులు చూస్తున్నాడు
- రెండు పంటలకేనా రైతుబంధు ? మూడో పంటకివ్వరా?
- అధికారం కోసం బీరాలు పలికిండు. అంటూ చురకలు

2లో



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరాటంకంగా వెలువడుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణవ్యాప్తంగా విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.

# ఎలా పడితే అలా కుదరదు!

- ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీల్లేదు.
- మూసీ ప్రక్షాళనపై ప్రభుత్వానికి హైకోర్టు తలంటు
- మూసీ కూల్చివేతలపై హైకోర్టు మార్గదర్శకాలు
- ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే కూల్చివేతలు
- మూసీ ప్రక్షాళన జరగాల్సిన అవసరముంది
- పట్టా, శిఖం భూముల్లోని వారికి పరిహారమివ్వాలి.
- కీలక తీర్పు వెలువరించిన జస్టిస్ భాసర్‌రెడ్డి



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మూసీ ప్రక్షాళన చర్యలు తీసుకునే ముందు అధికారులు చట్టాలను అమలుచేసి తీరాలని హైకోర్టు తేల్చి చెప్పింది. ప్రభుత్వం ఇష్టానుసారంగా చేయడానికి వీల్లేదని స్పష్టంచేసింది. మూసీ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించే ముందు సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను అమలుచేసి తీరాలని వెల్లడించింది, ఆ తర్వాతే అనధికారిక ఆక్రమణలు, అక్రమ నిర్మాణదారులను ఖాళీ చేయించడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించింది. మూసీ ఒడ్డున ఉన్న ఇండ్ల కూల్చివేతలను సవాలు చేస్తూ బాధితులు దాఖలు చేసిన 46 పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ సీవీ భాసర్‌రెడ్డి ఇటీవల తీర్పు వెలువరించారు.మూసీపునరుద్ధరణ జరగాల్సిన అవసరం ఉన్నదని, అయితే దీన్ని పద్ధతి ప్రకారం చట్ట నిబంధనలకు అనుగుణంగా చేయాలని ప్రభుత్వానికి సూచించారు. మూసీ పునరుద్ధరణ కార్యక్రమంవల్ల ప్రభావితమయ్యే వారి ఆర్థిక, సామాజిక సర్వే నిర్వహించాలని ఆదేశించారు. పునరుద్ధరణ ప్రక్రియ వల్ల ప్రభావితమయ్యే పేదలకు వివిధ ప్రభుత్వ పథకాల కింద సరైన వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ పట్టా, శిఖం భూములు ఉన్నట్లైతే వారికి నోటీసులు జారీచేసిభూసేకరణ చట్టం ప్రకారం తగిన పరిహారం చెల్లించాకే చర్యలు ఉండాలని తెలిపారు. నీటివనరుల రక్షణకు మిషన్

మిగతా 2వ పేజీలో...



# సచివాలయంలో చుక్కలు!

- సచివాలయంలో వింత ఉత్తర్వులతో అధికారులు షాక్!
- సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు చార్జింగ్‌పై ఆంక్షలు.
- విదేశీ పర్యటనలు నిలిపివేయాలని ఆదేశాలు
- ప్రభుత్వ వాహనాల కొనుగోళ్లపై కూడా నిషేధం
- వింత వింత ఉత్తర్వులపై అధికారుల ఆశ్చర్యం
- ముందుచూపుతో నిర్ణయాలా? అంత అతిశయం అవసరమా?



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఊహించని షాక్ తగిలింది. సచివాలయంలో అధికారుల వ్యక్తిగత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ఉపయోగించడంపై పరిమితులు విధించడంతో ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులు అవాక్కయ్యారు. తెలంగాణ సచివాలయంలో ఉన్నతాధికారులకు, ఉద్యోగులకు షాక్ తగిలింది. సీఎస్ శాంతి కుమారి ఇటీవల జారీ చేసిన కొన్ని వినూత్న ఉత్తర్వులు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా సచివాలయం లో అధికారుల వ్యక్తిగత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ఉపయోగించడంపై పరిమితులు విధించడంతో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

**విదేశీ పర్యటనలు నిలిపివేయాలని ఆదేశాలు**

ఇది మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఉన్నతాధికారులు మంత్రులు విదేశీ పర్యటనలనుకూడానిలిపివేయాలని సీఎస్ నిర్ణయించారు. రాష్ట్ర ఖజానా పై భారం తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆఫీసు ఖర్చులు తగ్గించడం, కొత్త ఫర్నిచర్ కొనుగోలు పై కూడా ఆంక్షలు విధించారు. ప్రభుత్వ వాహనాల కొనుగోళ్లపై కూడా నిషేధం ఇదే సమయంలో, ప్రభుత్వ వాహనాల కొనుగోళ్లపై కూడా తాత్కాలిక నిషేధం విధించారు. నూతన వాహనాల కొనుగోళ్లకు సంబంధించి వచ్చిన ప్రతిపాదనలను తిరస్కరించాలని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఇదిలా ఉంటే, అధికారుల వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరాలను కార్యాలయంలో చార్జింగ్ చేయడంపై కూడా సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. దీనిని ప్రభుత్వ వనరుల వినియోగం తగ్గించాలని చార్జింగ్‌పై కూడా ఉత్తర్వులు ఇచ్చారు.

**వింత ఉత్తర్వులపై అధికారుల ఆశ్చర్యం**

సీఎస్ నిర్ణయాలు ఇప్పుడు సచివాలయంలో చర్చనీయాంశంగా మారాయి.అనేక మంది అధికారులు, ఉద్యోగులు ఈ నిర్ణయాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం లేకుండా పనులు ఎలా చేస్తాం? అనే ప్రశ్నతో చాలా మంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, వ్యక్తిగత ల్యాప్‌టాప్‌లు,సెల్‌ఫోన్లను చార్జింగ్‌పై ఆంక్షలు ఎలా అమలు చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**ముందుచూపుతో నిర్ణయాలా?**

సీఎస్ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చు తగ్గించడానికి తీసుకున్నా, ఆఫీసు పనితీరు ప్రభావితమవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సాంకేతిక పరికరాల ఛార్జింగ్ పై నిషేధం, ఖర్చులు తగ్గించడం వంటి నిర్ణయాలు రాష్ట్ర పాలనలో కొత్త మలుపుగా నిలవనున్నాయా? లేక ఉద్యోగుల అసంతృప్తికి కారణమవుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.



## రేవంత్ స్పీడ్!

- సొంత పార్టీ లీడర్లకు బ్రేక్!
- టీపీసీసీ అధ్యక్షతన గాంధీభవన్‌లో విస్తృతస్థాయి సమావేశం
- రేవంత్ ప్రభుత్వ విజయోత్సవ సభలను నిర్వహణకు తీర్మానం
- పార్టీ ప్రతినిథులు ఎమ్మెల్యేలు, ఎంపీలు,డుమ్మా!
- సమావేశాన్ని ఎందుకు లైట్ తీసుకున్నారనే చర్చ?
- ఇష్టంలేక సమావేశానికి రాలేదా? ఇంకా ఏమైనా కారణముందా?
- ఈ సమావేశానికి ఎందుకు రాలేదని టీపీసీసీ సీరియస్ నేతలపై చర్యలు

2లో

# గవర్నర్‌గిరిపై గుర్రు!

- తెలంగాణ గవర్నర్‌పై కాంగ్రెస్ నేతలు సీరియస్?
- బీఆర్ఎస్‌కు పరోక్షంగా సపోర్ట్ చేస్తున్నారా?
- ప్రభుత్వానికి గవర్నర్ సహకరించటం లేదని కాంగ్రెస్ లీడర్లు నారాజు
- బీఆర్ఎస్ లీడర్లకు మేలుకే గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వట్లే!
- ప్రొటోకాల్ వివాదాలు లేకుండా జాగ్రత్తలు
- గవర్నర్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారా?అన్న ఉత్కంఠ?



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తీరుపై కాంగ్రెస్ లీడర్లు కోపంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఫార్ములా ఈ-రేసులో నిధుల గోల్‌మాల్‌పై విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వకపోవడమే అందుకు కారణమని తెలుస్తున్నది. బీఆర్ఎస్ లీడర్లకు మేలు చేసేందుకే గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వట్లేదని, ఓకే చెప్పి ఉంటే ఇప్పటికే కేటీఆర్ అరెస్ట్ అయ్యేవారని కాంగ్రెస్ లీడర్లు తమ ఇంటర్నల్ మీటింగ్స్‌లో కామెంట్స్ చేస్తున్నట్లు సమాచారం.ఈ-రేసు అంశంపై కేటీఆర్‌నువిచారించేందుకు అనుమతి ఇవ్వాలని స-ుమారు నెల రోజుల క్రితం ప్రభుత్వం రాజ్‌భవన్‌కు లేఖ రాసింది. కానీ ఇంతవరకు ఆ లేఖపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో కాంగ్రెస్ లీడర్లు తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు టాక్ ఉంది.

**గవర్నర్ సహకరించటం లేదని కాంగ్రెస్ లీడర్లు నారాజు**

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి గవర్నర్ సహకరించడం లేదని ఆ పార్టీ లీడర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తున్నది. సర్కారు తీసుకున్న నిర్ణయాలను గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం ఏంటి? అనే ప్రశ్నలు వారి నుంచి వస్తున్నాయి. గవర్నర్ పనితీరుతో బీఆర్ఎస్‌కు రాజకీయ ప్రయోజనం కలుగుతున్నదని ఆవేదన చెందుతున్నారు. ఈ నెల రెండో వారంలో గవర్నర్ ఢిల్లీ వెళ్లారు. సరిగ్గా అదే టైమ్‌లో మాజీ మంత్రి కేటీఆర్ సైతం హస్తినకు వెళ్లారు. అరెస్ట్ కాకుండా ఉండేందుకే కేటీఆర్ బీజేపీ జాతీయ లీడర్లను కలిసి పైరవీలు చేసుకున్నారని కాంగ్రెస్ లీడర్లు అప్పటినుంచి ఆరోపిస్తున్నారు. అందుకే ఢిల్లీ నుంచి వచ్చినతరువాత గవర్నర్ ఫైల్‌పై నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కేటీఆర్ ఢిల్లీ పర్యటన తరువాతే ఫార్ములా

మిగతా 2వ పేజీలో...



## ఇథనాల్.. ఇక చాలు!

- దిలావర్‌పూర్ నిరసనల ఎఫెక్ట్!
- పనులు నిలిపివేయాలని ఆదేశం
- ఇథనాల్ పరిశ్రమ పనులపై సర్కారు కీలక నిర్ణయం.
- ప్రజల నుంచి తారాస్థాయిలో నిరసనల వెల్లువ
- స్థానికుల ఆందోళనపై నిర్మల్ కలెక్టర్ నివేదిక
- ప్రభుత్వ ఆదేశాలతో స్థానికులు హర్షం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రజల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు రావడంతో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇథనాల్ పరిశ్రమ అనుమతులు, షరతులు, స్థానికుల ఆందోళనపై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి నివేదిక అందించారు. ఈ నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులను పునః సమీక్షించకుసర్కారు నిర్ణయించింది. ప్రజల అభ్యంతరాలను పరిగణన లోకి తీసుకొనిస్థానికంగాఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అంతేగాక, అవసరమైతే

మిగతా 2వ పేజీలో...



## మాగనూరు పాఠశాలలో ఎంక్వైరీ

- ఫుడ్ పాయిజన్ సంఘటనపై ఆరా
- వంటగది, బియ్యం కలెక్టర్ పరిశీలన

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన నేపథ్యంలో ఇవాళ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ బెన్ శాలం, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఆర్డిడి నర్సింహారెడ్డి సహా పలురు అధికారులు పాఠశాలను సందర్శించారు. జిల్లా కలెక్టర్ పాఠశాలలో వంటగదిని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ఉపయోగిస్తున్న బియ్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులు అధికారులతో సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అదేవిధంగా ఫుడ్ పాయిజన్ కు గల కారణాల కోసం అధికారులు విచారణ జరుపుతున్నారు

# రైతుబంధు ఎక్కడ?

- బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్
- నాడు గల్లా ఎగరేసిన రైతు.నేడు నేలచూపులు చూస్తున్నాడు
- రెండు పంటలకేనా రైతుబంధు ? మూడో పంటకివ్వరా?
- అధికారం కోసం బీరాలు పలికిండు. అంటూ చురకలు
- తాంబూలాలిచ్చాం తన్నుకు చావండి అన్నట్లు కౌలుదారుల పంచాయతీ?



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
వానాకాలం పోయి-మళ్లీ యాసంగి వచ్చింది.రైతు బంధు ఎక్కడా ? అంటూ కేటీఆర్ నిలదీశారు. యాసంగి పోయి వానాకాలం వచ్చిందని వానాకాలం పోయి మళ్లీ యాసంగి వచ్చిందని కాంగ్రెస్ పై మండిపడ్డారు. నాడు గల్లా ఎగరేసిన రైతు-నేడు నేలచూపులు చూస్తున్నాడని నాడు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసిన రైతన్న నేడు ఆత్మన్యూనతతో తండ్లాడుతున్నడని మండిపడ్డారు. రుణం తీరక,కొత్త రుణం లేక, అప్పు పుట్టక రైతన్న ఆగమైతుండని రైతుభరోసా మీద వేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మాత్రం చలనం లేదని ఆగ్రహించారు. రెండు విడతలుగా రూ.20 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టి రూ.31 వేల కోట్ల రుణమాఫీ అని ప్రకటించి రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేసి తాంబూలాలు ఇచ్చాం తన్నుక చావండి అంటున్నారని నిప్పులు చెరిగారు. రూ.15 వేల రైతుభరోసా కోసం రైతులు, కౌలురైతులు ఎదురుచూస్తున్నారు. రూ.12 వేల రైతుభరోసా కోసంరైతుకూలీలు ఎదురుచూ-స్తున్నారని గుర్తు చేశారు. రెండు పంటలకేనా రైతుబంధు ? మూడో పంటకు ఇవ్వరా? అని అధికారం కోసం బీరాలు పలికింద్రు అంటూ చురకలు అంటించారు.



# రేవంత్ స్పీడ్!

- సొంత పార్టీ లీడర్లకు బ్రేక్!
- టీపీసీసీ అధ్యక్షతన గాంధీభవన్‌లో విస్తృతస్థాయి సమావేశం
- రేవంత్ ప్రభుత్వ విజయోత్సవ సభల ను నిర్వహణకు తీర్మానం
- పార్టీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీలు,డుమ్మా!
- సమావేశాన్ని ఎందుకు లైట్ తీసుకున్నారనే చర్చ?
- ఇష్టంలేక సమావేశానికి రాలేదా? ఇంకా ఏమైనా కారణముందా?
- ఈ సమావేశానికి ఎందుకు రాలేదని టీపీసీసీ సీరియస్?నేతలపై చర్యలు

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి దాదాపు ఏడాది కావోస్తోంది. దాంతో రేవంత్ రెడ్డి సర్కార్ విజయోత్సవ సభలను నిర్వహించాలని తీర్మానించింది. దీనికి సంబంధించి టీపీసీసీ అధ్యక్షతన గాంధీభవన్‌లో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికార ప్రతినిధులు డుమ్మా కొట్టడం రేవంత్ ప్రభుత్వ విజయోత్సవ సభల ను నిర్వహణకు తీర్మానం అయింది
అయితే అధికార పార్టీ నేతలు టీపీసీసీ సమావేశానికి ఎందుకు లైట్ తీసుకున్నారనే చర్చ గాంధీభవన్‌లో జోరుగా జరుగుతోందట. గాంధీభవన్‌కు రావడం ఇష్టంలేక సమావేశానికి గైర్హాజరు అయ్యారా? ఇంకా ఏమైనా కారణముందా? అనే టాక్ వినిపిస్తోంది. తాజాగా గాంధీ భవన్ లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి తుమ్మల నాగేశ్వ-రరావు , కొందరు నేతలు మాత్రమే హాజర-య్యారు. ఈ భేటీకి పార్టీ మారిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా వచ్చారు. కానీ చాలామంది అధికార పార్టీ నేతలు డుమ్మా కొట్టారు. అయితే ఈ సమావేశానికి నేతలు ఎందుకు రాలేదని టీపీసీసీ సీరియస్ అయినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై విజయోత్సవ సభలను నేతలు ఎందుకు లైట్ తీసుకున్నారని ఆరా తీస్తున్నారట. గాంధీభవన్‌లో ఆరు నెలలకో, ఏడాదిలో ఒకసారి సమావేశం జరుగుతుంది.అలాంటి ప్రాముఖ్యత గల సమావేశానికి కూడా నేతలు ఎందుకురాలేదని చర్చ జరుగుతోందన్న విశయం చర్చ జరుగుతోందట.త్వరలోనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్న నేపథ్యం. ఈ సమావేశంలోనే నేతలకు పార్టీ పెద్దలు దిశానిర్దేశం చేసినట్టు తెలిసింది. అయితే ఇంత కీలకమైన మీటింగ్‌కు రానీ నేతలపై చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ సైతం పెరిగిపోతోందట. వాస్తవానికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌గా బాధ్యతలు తీసుకున్నాక వారంలో రెండు రోజులు గాంధీభవన్‌లో ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోంది. వారంలో రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిగా మంత్రులు నిలుస్తున్నారు. కానీ కొందరు నేతలు మాత్రం పార్టీని ప్రభుత్వాన్ని కలుపుకుపోవడంలో వెనకపడ్డారనే చర్చ జరుగుతోందట. లోకల్ బాడీ ఎన్నికలకు ముందు నేతలు ఇలా కీలక సమావేశాలకు డుమ్మా కొట్టడాన్ని మాత్రం పెద్దలు సీరియస్‌గా తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఒకరిద్దరిపై చర్యలు తీసుకుంటే కానీ మిగతా నేతలు దారికి రారనే చర్చ సైతం జరుగుతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అధికారం లోకి రావడం లో పార్టీ కీలకంగా వ్యవహరించిన పార్టీని నేతలు ఎందుకు లైట్ తీసుకుంటున్నారనే చర్చ సైతం లేకపోలేదు. ఇకమీదట అయినా పార్టీ నిర్వహించే సమావేశాలకు నేతలు తప్పకుండా వచ్చేలా చూడాలని మరికొందరు నేతలు చెబుతున్నారట. చూడాలి మరి టీపీసీసీ ఎంత మంది నేతలపై చర్యలు తీసుకుంటుందో? అనేది తెలియాలంటే మరి కొద్ది రోజులు ఎదురు చుడాల్సిందేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

# హైదరాబాద్‌లో బయటి దేశాల మందు!

**నీలగిరివార్త - హైదరాబాద్ :**
హైదరాబాద్‌లో విదేశీ మద్యం అమ్మకాల గుట్టు బయటపడింది. బుధవారం అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ సమీపంలో బయటి దేశాల మద్యంను పోలీసులు పట్టుకున్నారు. చెన్నై ఎయిర్‌పోర్టులో విదేశాల నుంచి వచ్చే వారి వద్ద తక్కువ ధరలకు మద్యం కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలించి, ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలినట్లు ఎస్‌టీఎఫ్ సీఐ నాగరాజు పేర్కొన్నారు. మెట్రో స్టేషన్ సమీపంలో ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేసినట్లు తెలిపారు. వారి వద్ద విదేశీ మద్యం లభ్యమైనట్లు తెలిపారు. వారి నుంచి 18 జానీవాకర్, 3 శివాజీ రీగల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు కూడా వీరు హైదరాబాద్‌కు బస్సుల్లో, రైళ్లలో మద్యం తీసుకొచ్చి విక్రయించినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ. 1.50 లక్షలు ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు.

# నాడు ఎన్టీఆర్, నేడు పవన్ కళ్యాణ్..

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
రాజకీయాల్లో రాణించడం అంటే ఎంతటివారికైనా సరే అది నడి సముద్రపు నావలో ఒంటరి ప్రయాణం వంటిదని ఎందరో ముఖ్యమంత్రులు లేదా వారి సమీప అధికారులు తేల్చి చెప్పారు. ఆంధ్ర రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రిలు నీలం సంజీవ రెడ్డి, దామోదరం సంజీవయ్య ఇతరులతో మొదలుకొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వరకు రాజకీయ క్రీడల్లో ఏదో కారణంగా బలైన వారే. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ఇతర పార్టీగా తెలుగుదేశం పార్టీని తెరపైకి తెచ్చి ఎంతోమంది నవతరానికి రాజకీయ అవకాశాన్ని అందించిన ఘనత రెండు తెలుగు రాష్ట్రాలలో ఒక్క ఎన్టీఆర్ కి మాత్రమే సొంతం. కళారంగంలో ఎంతో పేరు సాధించి కళామతల్లి ఒడిలో పెంచి పెద్ద చేసిన తెలుగు ప్రజల ఋణం తీర్చుకోవాలని ఆరు పదుల వయస్సులో ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ప్రవేశించారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాలు ఒక్కటే మార్గం అని విశ్వసించి పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం అనంతరం ప్రజలు బ్రహ్మరథం పట్టడం ఓ తుఫానుల జరిగిపోయింది. స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీని శ్రీవారికోటలో ముఖ్యమంత్రి హోదాలో మొదటి సారి 1983లో ఎన్టీఆర్ కలుసుకోవడం తిరుగు ప్రయాణంలో తిరుమలలో కాషాయ వస్త్రాలు ధరించి శ్రీవారి దర్శనం చేస్తున్నారు. నెలల వ్యవధిలో ఇందిరాగాంధీ హత్య జరగడం ఇందిరా గాంధీ మరణంతో సానుభూతి పవనాల నేపథ్యంలో దేశంలో నాలుగు వందల పైగా పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. రాష్ట్రంలో మాత్రం తెలుగుదేశం దాని మిత్ర పక్షాలు నలభై రెండింటిలో ముప్పై అరుకు



పైగా స్థానాలను కైవసం చేసుకోని పార్లమెంటులో ప్రతిపక్ష హోదాలో నిలవడం అదే మొదటి సారి. అదే సమయంలో దేశ వ్యాప్తంగా బీజేపీ కేవలం రెండు స్థానాలకు మాత్రమే పరిమితం కావడం నిజం. నాడు కాంగ్రెస్ ప్రతిష్ట కోసం ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఎన్టీఆర్ తో లోపాయకారి ఒప్పందాలు చేసుకోవడం చరిత్రలో దాగిన మరో నిజం. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పేద మధ్యతరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీకి నాటి నుంచి నేటి వరకు ప్రాణప్రదాతగా నిలువుగా స్వర్గీయ ఎన్టీఆర్ మాత్రం తెలుగు ప్రజల గుండెల్లో చిర-స్థాయిగా నిలిచిపోయారు.

### నేడు పవన్ కళ్యాణ్

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, బూటకేశ్వర్ దత్ లాంటి వారిని విద్యార్థి దశలోనే ఆదర్శప్రాయంగా తీసుకున్నారు పవన్ కళ్యాణ్. అన్న మెగాస్టార్ చిరంజీవి కోసం ప్రజారాజ్యం పార్టీ గెలుపే ధ్యేయంగా ఎన్నికల ప్రచారంలో పవన్ దశాబ్దంనర క్రితం భాగస్వామ్యం అయి ఆదిలాబాద్ ముఖ్యంగా సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో నిర్వహించిన సభలు సమావేశాలో పాల్గొన్నారు. అనంతరం కొంతకాలం పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న అభిమానులకు, ప్రజలకు సేవలు చేయడంలో ఒక్క



అడుగు ముందు ఉన్నారు. ఒక దశాబ్దం జనసేన పోరాటంతో పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజకీయాల్లో పరమపద సోపానాన్ని జయించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా స్థానం ధకించుకున్నారు. హస్తిన పెద్దలకు అండగా నిలిచి మరాఠీ నేల మీద తెలుగు సత్తా చాటి కమల నాధులకు విజయాన్ని అందించడంలో అండగా నిలిచారు. రాజకీయం అంటే వారసత్వం కాదని బలంగా నమ్మిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ అనిల్ చంద్ర్ షా ల మనసులను గెలుచుకున్న పవన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక నిధుల కోసం హస్తినకు వెళ్లారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రులకు దక్కని అరుదైన గుర్తింపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మాత్రమే దక్కింది. అందుకు అద్దం పడుతోంది మంగళవారం, బుధవారం కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షేకావత్, సి.ఆర్ పాటిల్, నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్, శివరాజ్ సింగ్ చౌహన్, రాజీవ్ రాంజన్ సింగ్, లాలన్ సింగ్, అమిత్ అనిల్ చంద్ర్ షా, ప్రధానమంత్రి నరేంద్రమోడి లను కలవడం చూసి రాజకీయ పరమపద సోపానాన్ని జయించిన జనసేన అధినేత అంటూ రెండు తెలుగు రాష్ట్రాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

# గవర్నర్‌గిరిపై గుర్రు!

మొదటిపేజీ తరువాయి..
ఈ-రేసు కేసులో గవర్నర్ అనుమతి ఇవ్వలేదని కాంగ్రెస్ లీడర్లు పదేపదే విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనని ఆరోపిస్తున్నారు. ఆ రెండు పార్టీల మధ్య అంతర్గత ఒప్పందం ఉందని సెటైర్లు వేస్తున్నారు. గవర్నర్ అనుమతి ఇవ్వకపోవడం వల్లే ఈ-రేసు కేసులో విచారణ మొదలు కాలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలపై రాజ్‌భవన్ నుంచి ఇంతవరకు ఎలాంటి రెస్పాన్స్ రాలేదు.

### ప్రొటోకాల్ వివాదాలు లేకుండా జాగ్రత్తలు

బీఆర్ఎస్ హయాంలో నిత్యం రాజ్‌భవన్-ప్రగతిభవన్ మధ్యే వివాదాలు నడిచేవి. గవర్నర్‌కు ప్రొటోకాల్ సమకూర్చేవారు కాదు. దీనిపై అప్పటి గవర్నర్ తమిళి సై బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌కు సైతం గవర్నర్ అనుమతి ఇవ్వకపోవడం తో వివాదం కోర్టు వరకు వెళ్లింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రకారం గవర్నర్ వ్యవస్థకు ప్రయారిటీ ఇస్తున్నది. గవర్నర్ ఎక్కడికి వెళ్లినా ప్రొటోకాల్ విషయంలో ఎలాంటి లోటు రాకుండా జాగ్రత్తలుతీసుకుంటున్నది ఈ మేరకు అన్నిశాఖలఅధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అలాగే సీఎం రేవంత్ సైతం గవర్నర్ వద్దకు రెగ్యులర్‌గా వెళ్లి ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై వివరిస్తున్న విషయాన్ని కాంగ్రెస్ లీడర్లు గుర్తు చేస్తున్నారు.

### రాజ్‌భవన్ నిర్ణయంపై ఉత్కంఠ

ఫార్ములా ఈ-రేసులో నిధుల గోల్‌మాల్ జరిగిందని మున్సిపల్ శాఖ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. విచారణ చేసేందుకు పర్మిషన్ ఇవ్వాలని ఏసీబీ ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. అయితే.. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణకు అదేశించే అధికారం గవర్నర్‌కు మాత్రమే ఉంది. అందుకోసం ఆ ఫైల్‌ను ప్రభుత్వం రాజ్‌భవన్ అమోదం కోసం పంపింది. కానీ నెల రోజులుగా రాజ్‌భవన్ నుంచి రిప్లై రాలేదు. దీంతో గవర్నర్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొన్నది. అయితే ఓ దశలో విచారణకు అనుమతి ఇవ్వాలా? వద్దా? అనే అంశంపై న్యాయ సలహాకోసం అటార్నీజనరల్ ను రాజ్‌భవన్ సంప్రదించినట్టు వార్తలు సైతం వచ్చాయి.

# ఎలా పడితే అలా కుదరదు!

మొదటిపేజీ తరువాయి..
కాకతీయ ఏర్పాటు మూసీవరదలు 1907 లో ముంచెత్తడం తో నాటి నిజాం పాలకులు జంట జలాశయాలను నిర్మించారని న్యాయమూర్తి పేరొన్నారు. ఆనాడే పటిష్టమైన ల్యాండ్ రెవెన్యూ యాక్ట్ - 1317 అమల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 24 పబ్లిక్ రోడ్లు, దారులు, బ్రిడ్జీలు, గుంతలు, నదులు, చెరువులు, ట్యాంకుల, కుంటలు, కాలువలు, నీటి ప్రవాహాలపై సర్వహక్కులు ప్రభుత్వానివేనని చెప్పారు. నీటి వనరుల పరిరక్షణలో భాగంగా పూడికతీత, బండ్‌లు ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వం మిషన్ కాకతీ య పథకాన్ని చేపట్టిందని కొనియాడారు. ఇందులో భాగంగా ప్రభుత్వం బిల్డింగ్ నిబంధనలు రూపొందించిందని, జీవో 168 జారీ చేసిందని చెప్పారు. అందులో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు వీల్లేదనే నిబంధనలున్నాయని గుర్తుచేశారు దేశంలోనే మొదటిసారి గా 48 వేల మేజర్,మైనర్ చెరువుల్లో పూడికతీతను దశలవారీగా చేపట్టాలని నాటి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. ట్యాంకులు, చెరువుల భూములను నిషేధిత జాబితాలో చేరుస్తూ సీసీఎల్ఏ ఉత్తర్వులు కూడా ఇచ్చిందన్నారు.

### మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలి

రివర్‌బెడ్, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ ప్రాంతాల్లో ఉన్న తాత్కాలిక, అనధికారిక నిర్మాణాలను నిర్దిష్ట గడువులోగా తొలగించడానికి చర్యలు చేపట్టాలని న్యాయమూర్తి ఆదేశించారు. అధికారులు బిల్డింగ్ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా మూసీ నదిలో ఉన్న నిర్మాణాలను చట్టప్రకారం తొలగించాలని పేర్కొన్నారు. మూసీ నదిలో అక్రమ నిర్మాణాల తొలగింపు పై ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీచేసే ముందు 2023లో ఇదే హైకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పరిగణన లోకి తీసుకోవాలని కింది కోర్టులకు ఆదేశాలు జారీచేశారు. అధికారులు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ లను గుర్తించడానికి నిర్వహించే సర్వేకు పిటిషన-ర్లు,ప్రజలు,ఆక్రమణదారులు ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా సంయమనం పాటించాలని ఆదేశించారు. ఈ కోర్టు ఉత్తర్వుల అమలు నిమిత్తం నీటిపారుదల, రెవెన్యూ, హైడ్రా, మున్సిపల్ శాఖలకు అవసం-మైన భద్రతను కల్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నదులు,నీటి వనరులు, సరస్సులను చెరువులను ఆక్రమించుకున్న అక్రమార్కుల పై వాల్టా చట్టం కింద క్రిమినల్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలువిన్పిస్తూ హెచ్‌ఎండీయే అనుమతులు మంజూరు చేసిన లేఔట్ నుంచి కొనుగోలు చేశామని, జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టాక కూల్చివేతలు చేపట్టారని తెలిపారు. విద్యుత్తు కనెక్షన్లు పొందడంతోపాటు ఆస్తి పన్ను చెల్లిస్తున్నామని, అయితే ఎలాంటి విచారణ జరపకుండా, సర్వే నిర్వహించకుండా, నోటీసు జారీచేయకుండా మూసీ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్నాయంటూ కూల్చివేతలు చేపట్టారని చెప్పారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్



వాదనలు వినిపిస్తూ 2021లో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖల ద్వారా సర్వే నిర్వహించినట్లు చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, హైదరాబాద్‌ల్లో విలేజీ మ్యాప్‌లు, మెజర్‌మెంట్స్ రికార్డుల ద్వారా సర్వే పూర్తిచేసి మండలాల వారీగా శాటిలైట్ మ్యాప్‌లను సిద్ధంచేశామని తెలిపారు. వాటి ఆధారంగా జూలై, ఆగస్టుల్లో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించామని అన్నారు. 50 మీటర్ల బఫర్‌జోన్‌గా పరిగణనలోకి తీసుకోగా 10,017 నిర్మాణాలు ఉన్నాయని, ఇందులో 2,166 నిర్మాణాలు రివర్‌బెడ్‌లో, 7851 బఫర్‌జోన్‌లో ఉన్నట్టు గుర్తించినట్లు చెప్పారు. రివర్‌బెడ్, బఫర్‌జోన్‌లలో నివాసం కోల్పోతున్నవారి కోసం మానవీయ కోణంలో 15 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్ల ను కేటాయిస్తూ ప్రభుత్వం సెప్టెంబర్‌లో 754 జీవో జారీ చేసిందని తెలిపారు. ప్రభుత్వ ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు పలువురు అంగీకరించారని, మూడు జిల్లాల్లో 319 కుటుంబాలకు పునరావాసం కల్పించడంతోపాటు ఆర్థిక సాయం కూడా అందే ఏర్పాట్లు చేశామని చెప్పారు.

### చట్టాలున్నా చెరువుల కబ్జా

తెలంగాణ ఇరిగేషన్ చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రత్యేక అధికారిని నియమించే అధికారం ప్రభుత్వానికి ఉందని న్యాయమూర్తి పేరొన్నారు.ఆ అధికారికి చట్టప్రకారం ప్రత్యేక అధికారాలు ఇచ్చినట్టు తెలుస్తున్నదని అన్నారు. జీవో జారీ చేయడం ద్వారా నీటిపారుదల శాఖ అధికారికి బాధ్యతలు, విధులు అప్పగించడం తప్పుకాదని చెప్పారు ఇరిగేషన్ చట్టంలోని సెక్షన్ 4 కింద విధులు నిర్వహించడానికి ఏ అధికారినైనా నియమించవచ్చని అన్నారు. చెరువులు, నదులు సమాజానికి చెందిన ఆస్తులని, వాటిని ట్రస్టీలుగా అధికారులు నిర్వహిస్తారని తెలిపారు. చెర-ువుల్లో ఇండ్ల పట్టాలను ఇచ్చినా, కేటాయింపుజరిపినా వాటికి చట్టబద్ధతలేదని చెప్పారు.ఇప్పటికే ప్రభుత్వం చట్టం రూపొందించిందని, న్యాయ సమీక్షలో చట్టం తీసుకొచ్చిన ఉద్దేశాలను ఈ కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. మూసీలో పర్యావరణ సమతుల్యత పరిరక్షణ కోసం, భవిష్యత్తు తరాల కోసం ప్రభుత్వం విధివిధానాలను తీసుకువచ్చిందని అన్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు జారీ చేస్తున్నట్లు పేరొన్నారు.

# ఇథనాల్.. ఇక చాలు!

మొదటిపేజీ తరువాయి..
పరిశ్రమ అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. అయితే, ప్రస్తుతానికి మాత్రం ప్రభుత్వ సూచనల మేరకు ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

### భారీ ఎత్తున ఆందోళనలు

మరోవైపు, ప్రభుత్వ నిర్ణయం రావడానికిముందు బుధవారంనాడు ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ గ్రామస్థులు, స్థానికులు భారీ ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఆందోళనకారులు పోలీసులపై దాడి చేయగా వారు పరుగులు తీశారు. ఈ ఆందోళనలో మహిళలు పురుగుల మందు డబ్బాలు పట్టుకుని నిరసనలు తెలిపారు. ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. నవంబర్ 26న కూడా జాతీయ రహదారిపై రాస్తారోకో చేయగా అక్కడికి వచ్చిన ఆర్డీవోను అడ్డుకుని కారు దహనానికి యత్నించారు. దీంతో కొద్దిసేపటి వరకు అక్కడ ఉద్రిక్తతకు దారితీసింది.

### ప్రభుత్వ ఆదేశాలతో స్థానికులు హర్షం

ఈ నేపథ్యంలో గ్రామస్థుల ఆందోళనలపై స్పందించిన కలెక్టర్ సీఎం కార్యాలయం(సీఎంవో)కు నివేదిక పంపినట్లు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.దీంతో ఆందోళన కారులు తమ నిరసన విరమించి ఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారు. అనంతరం పోలీసులు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. తాజాగా, పరిశ్రమ నిలుపుదలకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గంజాయిని వదిలి పెట్టండి..

**ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి పిలుపు**

**నీలగిరివార్త - హైదరాబాద్ :**
మల్ల యోధులుగా, కళాకారులుగా ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగిన ధూల్‌పేట్ వాసులు సంస్కృతిని మరిచి నిన్న నాటుసారా తయారీ, నేడు గంజాయి అమ్మకాలు చేపట్టడం దురదృష్టకరమనని, గంజాయి అమ్మకాలు పూర్తిగా నిలిపి వేయకపోతే ఇక నుంచి మరిన్ని కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి అన్నారు. గురువారం ధూల్‌పేట్ అపరేషన్‌లో భాగంగా గంజాయి అమ్మకందార్లు, వినియోగదారులు, రవాణ చేసే వ్యక్తుల తో అవగహన సదస్సును రహీంపూర లోని గౌడ మఠంలో నిర్వహించారు. గంజాయిని అమ్మకాలు పూర్తిగా నిలిపి వేయాలని సూచించారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLICATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు గురువారం 28 -11-2024 



## నాడు పేపర్ బాయ్ నేడు డాక్టరేట్







నీలగిరి వార్త : హైదరాబాద్

కృషి,పట్టుదల, అకుంఠిత దీక్ష ఉంటే సాదించ లేనిది ఏదిలేదని నిరుపించారు ఓ పేదింటి విద్యా కుసుమం చదువులో రాణించి ఆత్మవిశ్వాసమే ఆయుధంగా మలుచుకొని డాక్ట రేట్ సాదించిన ఘనత శ్రీరామ్‌కు దక్కింది.శ్రీరామ్ దైదకు డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. వాణిజ్య విభాగంలో ఆచార్య డి. రవీంద్రనాథ్ సోలొమన్ పర్యవేక్షణలో " ఈగల్స్ మోడల్ను ఉపయోగించి భారతదేశంలోని ఎన్నిక చేయబడిన ప్రభుత్వ మరియు ప్రైవేటు బ్యాంకుల ఆర్థిక ఫలితాల విశ్లేషణ" పై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఈ పట్టాను ప్రకించింది. విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగం డీన్ ఆచార్య ఐ. ఆనంద్ పవార్ మరియు ఆచార్య కిరణ్మయి శ్రీరాం ను అభినందించారు. నల్లగొండ జిల్లా మారుమూల పల్లెనుండి పట్నం వచ్చి ఈనాడు సంస్థలో పెపర్ భాయ్ గా ప్రయాణం మొదలు పెట్టి పీహెచ్డీ దాకా వెళ్లినందుకు తన అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న బద్రుకా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మోహన్ కుమార్, డైరెక్టర్ ఆచార్య అభిరామ కృష్ణ, సెక్రటరీ శ్రీకిషన్ బద్రుక మరియు తోటి అధ్యాపకులు అభినందించారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన కామారెడ్డి ఎమ్మెల్యే





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణరెడ్డితో సహా తెలంగాణ బిజెపికి చెందిన 8 మంది లోక్‌సభ ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ సభ్యుడు, ఒక ఎమ్మెల్సీ సహా పలువురు బిజెపి ప్రతినిధులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలిశారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం... కీలకమైన రాష్ట్ర సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు అవకాశాలపై చర్చించింది. తెలంగాణకు చెందిన 18 మంది బిజెపి ప్రతినిధులు ప్రధానమంత్రితో సమావేశం కావడం రాష్ట్ర అభివృద్ధి పథాన్ని బలోపేతం చేయడం మరియు కీలకమైన ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడంపై బిజెపి చిత్తశుద్ధిని తెలియజేస్తోంది.

## బలంగా ఉన్న గులాబీ దళం..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

భారత్ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు బుధవారం మందమర్రిలోని టిబిజికెయస్ యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవేందర్, టీబిజికెఎస్ ఏరియా నాయకుడు మేడిపల్లి సంపత్, నియోజకవర్గ ఇంచార్జి నాయకులు రాజా రమేష్ లు మాట్లాడుతూ 29న దీక్ష దివస్ పురస్కరించుకుని శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతోందని ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు బిఆర్ యస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలు హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించేలేని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థులు మరణాలకు సమాధానం చెప్పాలని రాష్ట్రంలో మరణమృదంగానికి కారకులు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. గులాబీ పార్టీ బలంగా ఉందని అధికారంలోకి వచ్చేది తామే అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజవర్గ సీనియర్ నాయకులు బడికల సంపత్, ఓ.రాజశేఖర్, బండారు సూరిబాబు, తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, ఎండి అబ్బాస్, బర్ల సదానందం, పల్లె నర్సింగ్, భూపెల్లి కనకయ్య, కొండలరావు, చేకొండ శంకర్, శివ నాయక్, పుషల ఓదెలు, మొగురం శ్రీనివాస్, సాగర్ బాబు, పోషం, బట్టురాజ్ కుమార్, రామ్ సురేష్, అందే శ్రీకాంత్, బేతిమల్లేష్, చక్రపాణి, కుమార్, తిరుపతి, రమేష్, తొగరి వెంకన్న మొగురం రాకేష్, లింగమూర్తి, సీపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయమే యూనియన్ నేతలకు అడ్డా...

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం అంటే స్థానిక ఏరియా నాయకులకు మాత్రమే కాదు జిల్లాలో అన్ని యూనియన్ లకు, రాజకీయ పార్టీల నాయకులకు అడ్డాగా మారింది అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్మికుల సమస్యలు పరిష్కారం పేరుతో కొందరు యూనియన్ నేతలు బహిరంగంగా పైరవిలకు శ్రీకారం చుట్టడం కనిపిస్తుంది. అధికారులతో పరిచయం సమాజంలో పలుకుబడితో అక్రమ సంపాదనకు అలవాటు పడిన నేతలే కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారు. మందమర్రి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు ఒకరు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒక కన్ను చూపును పూర్తిగా కోల్పోయారు. కార్పోరేట్ ఆసుపత్రి రిపోర్ట్స్ తీసుకొని సర్ఫేస్ విధుల కోసం అధికారుల వద్దకు కార్మికుడు అతడి వృద్ధ తండ్రి వెళ్లిన అధికారులు తమ సమస్యను పట్టించుకోకుండా సరిగా వినకుండా మాట్లాడారని కార్మికుడి తండ్రి వాపోయారు. తన కుమారుడికి అధికారులు న్యాయం చేయాలని వేడుకున్నారు.

**కేకే5 గని కమిటీ సమావేశం..**

ఏరియాలోని కేకే5 గని అంటే ఒకప్పుడు ఓ ప్రత్యేకత ఉండేది. ఇప్పుడు గని పై విధులు నిర్వహించకుండా విలేకరి ముసుగులో, రాజకీయ అండదండలు ఉంటే చాలు విధులకు



సమయపాలన లేకుండా రావచ్చు ఇష్టమైనపుడు ఎక్కడైనా వెళ్ళవచ్చు. గని పై మాస్టార్ పడి చక్కగా షికార్లు చేయవచ్చు, అధికారులు అడిగితే ఉదయం టిఫిన్ నుండి మొదలు మందు మాంసం ఇచ్చి వారిని లోబర్చుకోవచ్చు లేదా కేసులు పెడతా అంటూ భయభ్రాంతులకు గురి చేయవచ్చు అనడానికి అద్దం పడుతోంది కేకే5 గని. మంగళవారం జరిగిన గని కమిటీ సమావేశం సుమారు రెండు గంటల సాగింది. అధికారులు గని మేనేజర్ ప్రవీణ్, అసిస్టెంట్ మేనేజర్ జశ్వంత్, గని రక్షణ అధికారి రమేష్, వెల్ఫర్ అధికారి కార్తిక్, ఇంజనీర్ నవీన్ లను ఏఐటీయూసీ నాయకులు గని ఫిట్ సెక్రటరీ గండ్ల సంపత్ మరో పదకొండు మంది కమిటీ సభ్యులు పాల్గొని గని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా గండ్ల సంపత్ మాట్లాడుతూ బాత్ రూమ్ లు, ఎస్డీఎల్ ఆపరేటర్, ట్రామర్స్, ఫైటర్స్, ఎలక్ట్రిషన్స్ షేడ్స్ పునర్నిర్మాణం, రహదారి నిర్మాణం, సైకిల్, ద్విచక్ర వాహనాల పార్కింగ్ షెడ్ మరమ్మతులు, బూట్లు నాణ్యమైనవి వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పి.ఎం.ఈ ప్రాథమిక ఆరోగ్య పరీక్షలకు సంబంధించి 56 ఫైళ్లు పెండింగ్ ఉండటం ఏంటని అధికారులను నిలదీశారు. అనారోగ్య సమస్యలతో కార్మికులకు ఎవరికైనా ఏదైనా జరిగితే ఎవ్వరూ బాధ్యత వహిస్తారని అధికారులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. తల్లి లాంటి సింగరేణి సంస్థ నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటన్న వారు ఎవరైనా ఎంతటివారైనా సరే చర్యలు తీసుకోవాలన్నారు. విధులు నిర్వహించే కార్మికులు, ఉద్యోగులకు కనీస విద్య అర్హతలు ఉండాలని నైపుణ్యం ఆధారంగా విధులు నిర్వహిస్తే సమస్తకు కార్మికులకు మేలు జరుగుతుందని ఉన్నత చదువులు చదివిన యువకుల నైపుణ్యాలను గుర్తించి తక్షణమే అవసరమైన పనులు చేపించుకోవాలని సంపత్ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మంచి విద్యా బోధన అందించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మంచి విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. తొలుత కలెక్టరు కు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. రెసిడెన్షియల్ స్కూల్,కాలేజి లో విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన అంశాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , విద్యార్థులకు మంచి విద్య, మంచి భోజనం మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. హాస్టల్ పరిసరాలను సందర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని తెలిపారు. అలాగే నీటి పైప్ లైన్ లీకేజీలను సరిచేయాలని తెలిపారు. స్టోర్ రూం లను పరిశీలించి స్టాక్ ఎప్పుడు వచ్చింది, స్టాక్ ఎంట్రీ నమీదులను పరిశీలించారు. బియ్యంలో రాళ్ళు, పురుగులు లేకుండా శుభ్రం చేసి వంటకు ఉపయోగించాలని, ఇతర సరుకులు సరిచేయాలని తెలిపారు. వంటకాలు శుభ్రంగా, రుచికరంగా చేయాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులకు హ్యాండ్ వాష్ చేసుకోవడానికి సబ్బులను ఏర్పాటుచేయాలని తెలిపారు. హాస్టల్ లోని మెస్ కమిటీ ప్రతీ రోజు చేసే వంటలను పరిశీలించాలని అన్నారు. పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. పదవతరగతి, ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని తెలిపారు. హాస్టల్ పరిసరాలలో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ డిప్యూటీ ఈఈ నీ ఆదేశించారు. విద్యార్థుల చదువుపై, భోజనం, నిత్యావసర సరుకులు తదితర అంశాలపై ప్రిన్సిపాల్ పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రజిత, ప్రిన్సిపాల్ అమర్ సింగ్, రీజనల్ కోఆర్డినేటర్ గంగారాం నాయక్, ఫుడ్ సేఫ్టీ అధికారి శిరీష, తహసీల్దార్ సాయిలు, మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలను అరికట్టాలి: జిల్లా కలెక్టర్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మాతా శిశు మరణాలను అరికట్టాలని, క్షేత్ర సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతా శిశు మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జరిగిన మాతా శిశు మరణాలు నివారించగలి గినవి ఉన్నప్పటికినీ క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన రాహిత్యం వలన సంభవించాయనీ తెలిపారు. ఇకముందు జరిగే మాతా శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను ఏ రోజుకారోజు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫీల్డ్ లో ఉండాలని అన్నారు. మాతా శిశు మరణాలు సంభవించకుండా సూపర్వైజర్లు, ఆశ, ఏఎన్ఎంలు, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, డి.సి.హెచ్.ఎస్. డా. విజయ లక్ష్మి, మెడికల్ కాలేజి సూపరింటెండెంట్ డా. ఫరీదా, పి..ఓ.,ఎం.హెచ్.ఎన్. డా. శ్రీఖర్, డిప్యూటీ డేమో ఆర్.వేణుగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాగనూరు పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



బియ్యాన్ని, నిత్యవసర సరుకుల పరిశీలించిన అధికారులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నారాయణపేట జిల్లా కలెక్టర్ మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ తెలంగాణ రాష్ట్రాన్ని వణికిస్తుంది. ఏకంగా హైకోర్టు ప్రభుత్వ తీరుపై అక్షింతలు వేసింది. ఒకే పాఠశాలలో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ కావడం పట్ల హైకోర్టు తీవ్రంగా మండిపడింది. అధికారులపై, ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం కదిలింది.నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన నేపథ్యంలో ఇవాళ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ బెన్ శాలం ,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఆర్డిడి నర్సింహారెడ్డి సహా పలురు అధికారులు పాఠశాలను సందర్శించారు .జిల్లా కలెక్టర్ పాఠశాలలో వంటగదిని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ఉపయోగిస్తున్న బియ్యం పరిశీలించారు .ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులు అధికారులతో సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన పై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు .అదేవిధంగా ఫుడ్ పాయిజన్ కు గల కారణాల కోసం అధికారులు విచారణ జరుపుతున్నారు.

# పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 27:**
హవేలిఘూపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి పుస్తె మట్టెలను హవేలి ఘనపూర్ గ్రామ మాజీ సర్పచ్ మేకల . సునీత సాయిలు ద్వారా వధువు పెళ్ళికి పుస్తెమట్టెలు పంపించారు.బుధవారం నాడు మాజీ సర్పంచ్ మేకల సునీత సాయిలు పూసల లక్ష్మి కృష్ణ దంపతుల కూతురు వధువు హేమలత కు పుస్తె మట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా హవేలిఘనపూర్ గ్రామం తరపున మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామచంద్రా రెడ్డి,కమ్మరి ఆంజనేయులు, గుండ సత్యనారాయణ, కుమ్మరి శేఖర్,మన్నె శ్రీనివాస్, పోచెందర్,శ్రీకాంత్,నాగరాజు, ఎరుకల కుమార్,కల్ల అరవింద్,పూసల నర్సింలు,నాయకులు,కార్యకర్తలతో పాటు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

## విద్యార్థులకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలి





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని యావపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీఓ అనురాధ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం సరైన విధంగా విద్యార్థులకు అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనాన్ని తయారుచేసే వారికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఆకు కూరలు విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఆకు కూరగాయల వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం లభిస్తుందన్నారు. మన కుటుంబంలో పిల్లల్లాగా భావించి ఆహారాన్ని సిద్ధపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ అజయ్ కుమార్, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎన్ హెచ్ ఆర్ సి

## నిత్యవసర వస్తువులు అందజేత



**దేవరకొండ నీలగిరి వార్త**
మానవత్వానికి మారుపేరుగా ఎన్ హెచ్ ఆర్ సి మరో మారు చాటుకుంది. సాయం అందించే గుణం ఉండాలే కాని ఎవరికి ఎప్పుడూ ఎక్కడ ఎలా చూసుకోదు. ఆ కోవలో వృద్ధాప్యంలో అనుకోని సంఘటనలో కాలు విరిగి మంచానికే పరిమితమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేవరకొండ పట్టణంలోని గాంధీ నగర్ లో నివాసముండే పున్న లక్ష్మమ్మకు ఎన్ హెచ్ ఆర్ సి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు గంజి యాదమ్మ కృష్ణయ్య, అందజేయడంతో పాటు ఆ కార్యక్రమానికి హాజరైన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా ఆర్థిక సహాయం అందించారు. ఇరువురి ఆర్థిక సహాయం పొందిన లక్ష్మమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు మునిని అంజన్ పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే లతో కూడిన ధర్మాసనం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి



**ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండల కేంద్ర లో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజు గారి ఆధ్వర్యంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎల్కతుర్తి నుండి 7 మండలాలు కలుపుకుని హుస్నాబాద్ వరకు రాంజ్యంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు, ముఖ్య అతిధిగా రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం గారు జెండా ఊపి ప్రారంభించారు ,ఈ సందర్భంగా ఆర్య రాజు గారు మాట్లాడుతూ ప్రజాసౌమ్యానికి %ణతీ%. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాంజ్యాంగం పునాది, రక్ష అన్నారు భారతదేశ ప్రజల సంక్షేమం కోసం దేశ భవిష్యత్ కోసం ప్రపంచ ప్రజాసౌమ్య దేశాల రాంజ్యగాలన్నింటి క్షుణ్ణంగా చదివి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి ప్రపంచంలోనే అదిపెద్ద లిఖిత రాజ్యాం గన్ని రచించారన్నారు,రాజ్యాంగాన్ని కాపాడుకో వలసిన అవసరం ప్రతిఒక్కరి భాద్యత అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులు గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్, మరియు మేకల చేరలు, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, హనుమకొండ జిల్ల కన్వీనర్ నమిండ్ల రవీందర్, ఆనంద్, కో కన్వినర్ సాతురి రాజమౌళి, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గొర్రె థామాస్, దామెర గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ (గంప ), మరియు అంబేద్కర్ నాయకులు రేణుకుంట్ల సాంబయ్య, ఎర్ర ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి



## నవాబ్ పేటలో బాధితులకు సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ... రోగుల్లో భరోసా నింపుతున్న సీఎం సహాయనిధి...

## చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీం భరత్.. నవాబు పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్**

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని,వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలోని చించల్ పేట్, నవాబ్ పేట్,మధారం, మాదిరెడ్డిపల్లి గ్రామాలకు సంబందించిన

- భాస్కర్ రెడ్డి 42.500 నవాబ్ పేట్
- శంకరయ్య నవాబ్ పేట్ 60 వేలు
- బి. వసంతం మాదారం 60వేలు
- జీ.చంద్రయ్య మాదారం రూ.41,500
- కాలే రాం చంద్రయ్య చించల్ పేట్ రూ.48,500
- పెంటయ్య చించల్ పేట్ 60వేలు
- మాణిక్య రెడ్డి మాదిరెడ్డి పల్లి రూ.28వేలు

3,40వేల 500 రూపాయల సీఎం సహాయక నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజే



శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యంకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్ పేట్ మండల బి బ్లాక్ అద్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, చిట్టి గిద్ద మాజీ ఎంపీటీసీ, మహమ్మద్ ఇక్బాల్, గుండాల శ్రీనివాసరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, మంజుల, నరసింహారెడ్డి, బందెయ్య గౌడ్, యాదగిరి, మర్పల్లి ఆనంద్, అనిల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పద్మశాలి సంఘం కార్యవర్గం కోసం సమావేశం



**దేవరకొండ ,నవంబర్ 27**
దేవరకొండ పట్టణంలోని పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక డిసెంబర్ 24న నిర్వహించడానికి బుధవారం స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సంఘం సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా పద్మశాలి ఈ సంఘం అధ్యక్షులు శిరం దాసు కృష్ణయ్య మాట్లాడు తూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం మార్కండేయ స్వామి దేవాలయంలో డిసెంబర్ 24 మంగళవారం 10 గంటలకు సమావేశం నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్య ధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పగిడి మర్రి రఘు రాములు, కోశాధికారి పులిజాల శ్రీని వాసులు, పద్మ శాలి సంఘం నాయకులు పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు ,ఏలే యాదయ్య , చేరిపల్లి యల్లయ్య, పులిపాటి నరసింహ ,వనం చంద్రమౌళి, ముశిని అంజన్, ఏర్వ కృష్ణయ్య ,గుర్రం విజయలక్ష్మి, రావిరాల వీరయ్య గండూరు లక్ష్మణ్ ,వాలుగొండ సత్యం, పున్న శ్రీనివాసులు, దాస పత్రి జగదీశ్వర్,

# కామారెడ్డి పట్టణ 20వ వార్డులో మాస్ క్లీనింగ్

## మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి పట్టణంలోని 20 వ వార్డులో డ్రైనేజ్ మంచినీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ వార్డు లో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకుని వెంటనే స్పం



దించి మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి డ్రైనేజ్ క్లీన్ చేయించారు.అనంతరంచైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, తయాబా సుల్తానా సలీం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి మందిరాల ముందే కూత వేటులో బెల్టు షాపుల అవా



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ జిల్లా పరిషత్ పాఠశాల కూతవేటు దూరంలో బెల్ట్ షాపు నిర్వాహకులు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100 మీటర్ల దూరంలో బెల్ షాప్ నిర్వహించాలి నిబంధన ప్రకారం తెలిసిన నిర్లక్ష్యంతో బెల్ షాప్ నిర్వహకులు వారి ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ స్కూల్ పాఠశాల మరియు మార్కెట్ సమీపంలో గల గర్ల్స్ హాస్టల్ ఏరియాలో కూడా బెల్ట్ షాపులు నిర్వహిస్తుంటే విద్యార్థి విద్యార్థులకు చాలా ఇబ్బంది కలిగి చెడు మార్గంలో మారే పరిస్థితులు ఎదురవుతాయని గ్రామస్తులు తెలిపారు ఇలాంటి సమస్యలు ఇబ్బందులకు గురికా వద్దంటే తక్షణమే ములకనూరు పోలీస్ శాఖ మరియు ఎక్సేంజ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకొని విద్యార్థిని విద్యార్థులకు విద్యాపరంగా ఎలాంటి ఇబ్బంది కలగాకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.

# 29న సీజ్ చేసిన వాహనాలు వేలంపాట

**దేవరకొండ నీలగిరి వార్త**

అసిస్టెంట్ ప్రొహిబిషన్ సూపరిడెంట్ నలగొండ వారి ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ నాయక్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి వేలం పాటలో ఆసక్తిగలవారు ఈనెల 29న ఉదయం 10 గంటలకు ద్విచక్ర వాహనాలకు పదివేల రూపాయలు ఫోర్ వీలర్స్ 30,000 రూపాయలు డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకొని వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. వేలంపాటలో పాల్గొని వాహనాలు పొందని వారికిడిపాజిట్ వాపస్ఇవ్వడంజరుగుతుందని ఆయన తెలిపారు.

# భార్యపై కత్తితో దాడి



**దేవరకొండ నీలగిరి వార్త**
పడమటి పల్లి గ్రామ శివారులో అందాజా ఒంటిగంట సమయంలో పడమటిపల్లి గ్రామస్తుడైన కిన్నెర బాలరాజు తన భార్య అయిన కిన్నెర అరుణపై కుటుంబ తగాదాలు మనసులో పెట్టుకొని చికెన్ కట్ చేసే కత్తితో దాడి చేసి మెడ పై నరికినాడు వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. వారికి ఒక బాబు పాపా సంతానం కలరు. గత కొద్ది రోజులుగా నిందితుడైన బాలరాజు వేరే యువతితో అక్రమ సంబంధం విషయంలో ఇద్దరి మధ్య గొడవలు జరుగుచున్నవి. ఇట్టి గొడవల నేపథ్యంలో సదరు బాలరాజు తన భార్యపై హత్య ప్రయత్నం చేయనైనది. బాధితురాలు తమ్ముడి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

# రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

## 27 వ సారి రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్... ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీ (62) మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు,రెడ్ క్రాస్ డివిజన్ సెక్రెటరీ ప్రభుత్వ ఉపాధ్యాయులు జమీల్ 27వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహించడమే కాకుండా సామాజిక సేవలో భాగంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు సహాయ సహకారాలను అందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్ సేవలు అభినందనీయమని వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ప్రభుత్వ ఉద్యోగులు రక్తదానానికి ముందుకు రావాలని,27వ సారి రక్తదానం చేసినందుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,సలహాదారులు వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## కృతిక పాడ్ని సెంటర్ ప్రారంబించిన బిజెపి సీనీయర్ నాయకుడు రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

పాపిరెడ్డి నగర్ రాజీవ్ గృహకల్ప సెంటర్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్త, ఆర్ .కే. వై. టీం సభ్యుడు సోదరుడు శ్రీకాంత్ నూతనంగా ప్రారంభించబోతున్న కృతిక ఫుడ్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శేర్లింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ హాజరై తన చేతుల మీదుగా హోటల్ ప్రారంభించి లాభాపేక్ష లేకుండా, పరిశుభ్రత, నాణ్యత పాటించి మంచి లాభాలు గడించి అంచలంచెలుగా వ్యాపార అభివృద్ధి చెందాలని నిర్వాహకులకు సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య, విజయలక్ష్మి, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పగడాల వారి వివాహ మహొత్సవంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మండల్ కొల్లూరు గ్రామం బి, ఆర్ జి, గార్డెన్ లో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు పగడాల సత్తెమ్మ మనమరాలు మలగారి వనజ కీర్తిశేషులు శ్రీనివాస్ ని ప్రథమ పుత్రిక డాక్టర్ హరిణి మహబూబ్నగర్ వాస్తవ్యులు దేవరకద్ర హకీం లలిత జగన్నాథం గార్ల ఏకైక పుత్రుడు డాక్టర్ విష్ణు ల వివాహ మహొత్సవ వేడుకల్లో పాల్గొన్న షేక్ ఖాసిం, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ గారు నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని, నూతన దంపతులు ఇద్దరు డాక్టర్లు గా నిరుపేదలకు సేవ చేయాలని మంచి పేరు తెచ్చుకోవాలని ఆదర్శ దంపతులుగా బతకాలని దీవించినారు.ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, నేతాజీ నగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత లాల్ రెడ్డి, జయ రెడ్డి అంజిరెడ్డి, రాధా రాణి రెడ్డి, రాధిక, కాలనీ యువజన విభాగం అధ్యక్షులు డీజే భవన్, లవన్ చారి, మరియు కాలనీ పెద్దలు మహిళలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బీసీ కులవృత్తుల సంక్షేమంకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి..

**ప్రభుత్వానికి సిఫారసు చేయాలని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ కు విజ్ఞప్తి**

**పోలాస నరేందర్ మాజీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పది జిల్లాలలో నిర్వహించిన బీసీ కమీషన్ బహిరంగ విచారణలో బీసీల స్థితి గతుల గురించి రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలలో బహిరంగ విచారణ చేపట్టడం జరిగింది బీసీ కమీషన్ చేపట్టిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాలు వారి వృత్తులలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్య పరంగా ఉపాధి పరంగా ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులను బీసీ సంఘాల ద్వార రాష్ట్ర బీసీ కమీషన్ చెర్మెన్ గోపిషెట్టి నిరంజన్ కి పలు వినతి పత్రాలు సమర్పించినారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాల నేతల ద్వార వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కమీషన్ నివేదిక సమర్పించ నున్నట్లుగా దిన పత్రికల ద్వార తెలిసింది బీసీ కమీషన్ తరుపున ప్రభుత్వానికి నివేధించనున్న ప్రతిపాదనలో పూర్వం నుండి వస్తున్న బీసీ కులవృత్తులు అంతరించి పోకుండ బీసీ కులవృత్తుల పైననే నేటికీ జీవనాన్ని సాగిస్తున్న బీసీ కుల వృత్తులను కాపాడుటకై బీసీ లకు జీవనోపాధి యధావిధిగా కల్పించుటకు గాను బీసీ కులాలకు కుల వృత్తుల సంక్షేమం కొరకు ఆర్థిక కార్పొరేషన్ లను ఏర్పాటు చేయాలని ఆర్థిక కార్పొరేషన్ లకు అధిక మొత్తం లో నిధులు కేటాయించుట కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేయగలరని బీసీ జనాభా ప్రాతిపదికపై రాజకీయంగా బీసీ బాలుర బాలికల సంక్షేమ హాస్టళ్లలో పూర్తి స్థాయి వసతులతో సౌకర్యాలను కల్పించాలని విద్య పరంగా కూడ అన్ని సౌకర్యాలు కల్పించాలని బీసీ కమీషన్ ద్వార రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను మరొక ముఖ్య విషయం తమ బీసీ కమీషన్ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కుల వృత్తులను పేర్కొన్నారు కులవృత్తుల బదులుగా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులం ఏర్పాటు చేయగలరని మీ ద్వార ప్రభుత్వాన్ని కోరుచున్నాను తమ బీసీ కమీషన్ కు వివిధ బీసీ కుల సంఘాలు సమర్పించిన వినతి అని తెలిపారు.

## నిరుపేదలకు డబల్ బెడ్ రూములు మంజూరు చేయండి



**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు**

**శేర్లింగంపల్లి డిప్యూటీ తాహసిల్దార్కి వినతిపత్రం**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూములు ఇస్తామని ఇప్పటివరకు ఎవరికి ఇవ్వలేదు.... కొత్తగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబల్ బెడ్ రూములు ఇస్తామని ఎలక్షన్లో హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నప్పటికీ. ఈ ప్రభుత్వం ఎవరికి ఇండ్లు ఇవ్వలేదు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదల 1200 మంది పేర్ల జాబితాతో కూ డినటువంటి లీస్టును కలెక్టర్కి నియోజకవర్గ ఎమ్మెల్యే గాంధీకి ఎమ్మార్వో కి. ఇవ్వడం జరిగింది తక్షణమే వీరికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు శేర్లింగంపల్లి మండల కార్యదర్శి టి.రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం మాట తప్పింది ఈ ప్రభుత్వమైనా మాట నిలబెట్టుకోవాలి అని కోరుతూ తక్షణమే వీరికి ఇల్లు మంజూరు చేయకపోతే శేర్లింగంపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు.వంటావార్పు కార్యక్రమాన్ని చేపడతాంప్రభుత్వానివి అధికారులవికనువిప్పు చేస్తాంఇండ్లు ఇచ్చేవరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇవ్వని పరిస్థితి ఉంటే ప్రభుత్వ భూమిలో భూ పోరాటానికి సిద్ధం అవ్వాలని కార్యకర్తలను కోరారు

ఈ కార్యక్రమంల సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్. దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కె వెంకటస్వామి. కే సుధాకర్ ప్రజానాట్యమండలి జెట్టి శ్రీనివాస్ ఎస్ కొండలయ్య ఎం వెంకటేష్ కె శివకుమార్. బి నారాయణ కృష్ణ చంద్రమ్మ కే.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేస్తే కఠినమైనా చర్యలు

**-జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్.**






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి ఈ రోజు జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలి, కేసులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలి. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి కంప్లైంట్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలి. ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి. సీసీటీవీ ల పైన ప్రజలలో అవగాహనా పెంచి, సీసీటీవీ ల ఏర్పాటుకు తోడ్పాడాలి.ఎప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ ల పైన ప్రత్యేక నిఘా పెట్టిలి. డైల్ 100 ద్వారా వచ్చే పిర్యాదుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకూడదు. నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వర్టికల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలాని, పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ లు చేసి మంచి కండిషన్ లో పెట్టుకోవాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి , పరిగి, వికారాబాద్, తాండూర్ , ఏ ఆర్, డి ఎస్ పి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఇన్స్పెక్టర్ లు, ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## "మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి"



**మానసిక నిపుణలు డాక్టర్ పున్నంచందర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్లలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో బివై. నగర్ లోని కార్మికులకు వారి కుటుంబాలకు మానసిక ఆరోగ్య ప్రాధాన్యత పై కౌన్సిలింగ్ నిర్వహించినారు ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతు మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షికోవడం ద్వారానే అనేక శారీరక రుగ్మతల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని అన్నారు మానసిక ఆరోగ్య పరిరక్షణలో లైఫ్ స్టైల్ మేనేజ్మెంట్ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. మంచి ఆరోగ్యపు అలవాట్లు శారీరక ఆరోగ్యంపైననే కాకుండా మానసిక ఆరోగ్యం పైన మంచి ప్రభావం చూపుతుందని అన్నారు దురలవాట్లను అధిగమించే ప్రయత్నం చెయ్యాలని అన్నారు. మద్యపాన వ్యసనం తంబాకు నమలడం సిగరెట్ త్రాగడం ఆరోగ్యానికి అతి పెద్ద శత్రువులని అన్నారు నిద్ర లేమి నిరాశావాదం చిన్న విషయాలకే అతిగా ఆవేశ పడడం ఆందోళన చెందడం నెగెటివ్ ఆలోచన విధానం మానసిక ఆనారోగ్యానికి కారణమౌతాయని అన్నారు ఇలాంటి వాటిని తొలిదశలోనే గుర్తించి తగిన కౌన్సెలింగ్ తీసుకోవాలని అన్నారు మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ మానసిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని తెలుపుతు దాని సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కార్యక్రమంలో మనోవికాస కేంద్రం సిబ్బంది రాపెల్లి లత వేముల అన్నపూర్ణ బూర శ్రీమతి పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ కార్మిక భవన్లో అంగన్వాడీ సమస్యలపై సమావేశం



**జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు అజ్జ వేణు కడారి రాములు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా సుభాష్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు అజ్జ వేణు కడారి రాములు అంగన్వాడి సమస్యలపై మాట్లాడుతూ రిటైర్ అయిన అంగన్వాడీ టీచర్లు ఆయాలకు బోన్ టెస్ట్ చేసి ఏజ్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని కానీ రిటైర్ మెంట్ బెనిఫిట్ కానీ విధుల్లోకి తీసుకోవడం కానీ చేయడం లేదు కావున వెంటనే టెస్ట్ రిపోర్ట్ ల ఆధారంగా ఆయాలు టీచర్లకు న్యాయం చేయాలని అలాగే రిటైర్ అయిన వారికి టీచర్ కు 2 లక్షలు ఆయాకు 1లక్ష ఇవ్వాలని తరువాత 2 వేల రూపాయల ఆసరా పెన్షన్ ఇవ్వాలని ఖాళీ అయిన ఆయా టీచర్ సెంటర్ లో నూతన నియామకాలు చేపట్టాలని ఈ సందర్బంగా నాయకులు కోరారు తక్షణమే టీచర్లు ఆయాలను రెగ్యులరైజ్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సేవలు వినియోగించుకుంటున్నాయని వారిని 50 సంవత్సరాల సేవలను గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని అన్నారు ఈ సమావేశంలో మీసం లక్ష్మణ్ జక్కుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేములవాడకు తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్ర



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల వేములవాడ విచ్చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్ర కు కళకారుల పక్షాన స్వాగతం 27 నవంబర్ 2024 రోజున ఉదయం 11 గంటలకు కరీంనగర్ లోని తెలంగాణ అమరవీరుల స్తూపం నుండి ప్రారంభమగును 28 నవంబర్ 2024 మధ్యాహ్నం 3 గంటల వరకు వేములవాడకు చేరుకొని మహాశివునికి తెలంగాణ ఉద్యమకారులకు మరియు కళకారులకు ఇచ్చిన హామీలు నెరవేరాలని మొక్కులు చెల్లించి ముగింపు సమావేశం జరుగును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్లా పోశెట్టి ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని ఉద్యమ కళాబృందాలు వివిధ కళా సంస్థల కళకారులు మహిళా కళ బృందాలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము . గమనిక:- కళకారులు కళకారునిలు గురువారం 28వ తేదీ మధ్యాహ్నం 1:00 గంటలకు తిప్పాపూర్ బస్టాండ్ వద్దకు విచ్చేయగలరని మనవి చేయు చున్నాము బొడ్డు రాములు వారాల దేవయ్య జిల్లా అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ వివిధ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆహ్వానించువారు తెలంగాణ ఉద్యమకారుల పోరం కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా.

## రాజన్న ఆలయ 32 రోజుల హుండీ ఆదాయం

**రూ.1కోటి 50లక్షల 24 వేల 507 రూపాయలు.**

**(1.50,24,507 రూపాయలు)**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయంలో 32 రోజుల హుండీ ఆదాయం రూ.1కోటి 50లక్షల 24 వేల 507 రూపాయలు మరియు బంగారం170 గ్రాముల 000 మిల్లి గ్రాములు వెండి 009 కిలోల 800 గ్రాములు హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓలు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డులు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ తన భర్త కొండా మురళి తో కలసి బుధవారం సాయంత్రం తన స్వగ్రామమైన వంచనగిరిలో పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు దరువుల మధ్య గ్రామ ప్రజలతో కలసి వచ్చి అమ్మవారికి తన స్వహస్తాలతో బోనాన్ని సమర్పించారు.

## ఎ ఐ సి సి అధ్యక్షున్ని మర్యాదగాపూర్వకంగా కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతు మాధవరెడ్డి

నర్సంపేట నీలగిరి వార్త.



ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి . బుధవారం న్యూఢిల్లీ లోని 10 రాజాజీ మార్గం నందు గల ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించిన వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

